# చట్టానికి దొరకని నేరస్థులు

**-శివల పద్మ**

"ఉషా...నీకెవరో ఈ కవరిచ్చి వెళ్లారు" అంటూ అందించింది రాధిక.

కవరుని అటూ ఇటూ తిప్పి చూసింది ఉష. అపరిచితమైన దస్తూరి. పెదవి విరిచి కవరుని టేబుల్‌మీద పడేసి బాత్రూమ్‌కి వెళ్లి ముఖం కడుక్కొని బట్టలు మార్చుకుంది. జుట్టుకున్న రబ్బరుబాండ్ తీసి పడేసి రిలాక్స్‌డ్‌గా మంచంమీద కూర్చుని అప్పుడా కవరు అందుకుంది.

**ప్రియమైన ఉషగారికి,**

మన ప్రేమ గురించి ఎన్నిసార్లు మాట్లాడినా మీరు సరిగ్గా జవాబు ఇవ్వడంలేదు. నాకు చాలా అశాంతిగా ఉంది. చదువుమీద ఏకాగ్రత కుదరడంలేదు. దయచేసి సరైన సమాధానం ఇవ్వండి. మీవాడు కావాలనుకునే...

**మీ వేణు**

కాగితం మడిచి కవరులో పెట్టి కొద్ది క్షణాలు ఆలోచించింది.

తరువాత స్నేహితురాలి దగ్గర మొబైల్ ఫోన్ తీసుకుని టకటకా నెంబర్ నొక్కింది.

"హలో...నేను ఉషని. మీరు అరగంటలో ఇక్కడ ఉండగలరా?" సూటిగా అడిగింది.

"ఓయస్ వస్తున్నాను."

డిస్‌కనెక్ట్ చేసి రాధికకి ఫోన్ అందించింది. తెల్లబోయిందామె.

"ఏమిటే సడెన్‌గా రమ్మన్నావు? ఎందుకని?"

"వ్యవహారం నాన్చడంవలన ఏం ప్రయోజనం? దేన్నికైనా ఎంత తొందరగా కన్‌క్లూడ్ చేస్తే అంత మంచిది" క్లుప్తంగా చెప్పింది టేబుల్‌పైనున్న న్యూస్‌పేపర్ అందుకుంటూ.

"నేనలా మార్కెట్‌కు వెళ్లి కూరగాయలు తెస్తాను" లేవబోయింది.

"చంపేస్తాను పిచ్చివేషాలేస్తే... నేనిప్పుడు ఏకాంతం కావాలని అడిగానా?" కసిరింది.

"అదికాదే... ఆ పిల్లాడు డెలికేట్‌గా ఫీల్ అవుతాడేమో..."

"ఆ పిల్లాడి ఫీలింగ్స్ గురించి నేనెందుకు ఆలోచించాలి?"

"కానీ ఇష్యూ అలాంటిది."

"ఎలాంటిది? తనేం లష్కరే తోయిబా ఏజెంటా సీక్రెట్‌గా కలవడానికి?"

"అదికాదే..."

"చూడూ... నువ్వు నాకు నచ్చావు. నేను నిన్ను పెళ్లి చేసుకోవాలని అనుకుంటున్నాను అని అతడంటే అవునూ లేక కాదూ అని చెప్పడానికి ఏకాంతాలు, ఓరచూపులు, బుగ్గల్లో గులాబీలు పూయడాలూ... కనురెప్పలు బరువెక్కిపోవడాలూ... అవన్నీ అవసరమా?"

"అబ్బ... కొన్ని సున్నితమైన విషయాలుంటాయి."

"నా దృష్టిలో పెళ్లి సున్నితమైన విషయం కాదు. ప్రాక్టికల్ విషయం. దాన్ని ప్రాక్టికల్‌గానే డీల్ చేయాలి."

కాలింగ్‌బెల్ మ్రోగగానే రాధనే వెళ్లి తలుపు తీసింది.

"హలో..." అన్నాడు ఇరువురినీ పలకరింపుగా చూస్తూ.

"నమస్తే కూర్చోండి"

"చెప్పండి...అర్జంట్‌గా రమ్మన్నారు?"

కొద్దిక్షణాలు మౌనంగా ఉండిపోయింది ఉష.

"మీరు చదువయ్యాక ఏం చేయాలనుకుంటున్నారు?"

"కాంపస్ రిక్రూట్‌మెంట్‌లో జాబ్ వచ్చింది. బెంగుళూరులో జాయిన్ అవ్వాలి. ఇంటికి నేనే పెద్దవాడిని. నా తరువాత ఇద్దరు అక్కచెల్లెళ్లు ఉన్నారు. నాన్నగారు రిలయన్స్‌లో చేస్తున్నారు. అమ్మ హౌస్‌వైఫ్"

"నా గురించి మీకెంత తెలుసు?"

"చాలా కొద్దిగా.."

"నేను మా ఇంట్లో రెండవదాన్ని. అక్కయ్యకి పెళ్లి అయిపోయింది. నా తరువాత మరో చెల్లెలు పది చదువుతోంది. మగపిల్లలు లేరు. నాన్నగారు టీచరు. అమ్మ కూడా శిశుమందిర్‌లో టీచర్‌గా చేస్తోంది. నేనిక్కడ ఫ్రెండ్‌తో రూమ్ తీసుకుని ఉంటున్నాను.

నా చదువు మరో రెండేళ్ళు ఉంది. మాకు ఎలాంటి ఆస్తులు లేవు. ఇకపోతే ప్రేమ విషయంలో నాకెలాంటి అభిప్రాయమూలేదు. నేను ఒక స్వయంసేవక్ కూతురిని. నా చదువైన తరువాత దేశంలో ఏదో ఒక ప్రాంతానికి వెళ్లి పూర్తి సమయం ఇచ్చి పని చేయాలన్నది నా కోరిక. నేను చేసుకోబోయే వాడి నుంచి కూడా అదే ఆశిస్తాను.

ఎందుకంటే రేపు భవిష్యత్తులో ఆదర్శాల మధ్య సంఘర్షణ రాకూడదు. అలా అని నా బాధ్యతల నుంచి దూరం కాను. కానీ సమయం వచ్చినప్పుడు, అవసరం పడినప్పుడు కుటుంబం నా రెండవ ప్రాధాన్యత అవుతుంది. ఇది నా పరిచయం. మీరు ఈ విషయాలన్నీ ఆలోచించి మీకు అంగీకారం అయితే మా నాన్నగారి అడ్రస్ ఇస్తాను. మీ పెద్దలని మాట్లాడమనండి. నాకు అభ్యంతరంలేదు."

"వారి అంగీకారం అయితే నేను మిమ్మల్ని కలుసుకోవచ్చా?"

"లేదు. అప్పుడు కూడా మనమధ్య ఎలాంటి కమ్యూనికేషన్స్ ఉండాల్సిన అవసరంలేదు. నాకు పద్దెనిమిది గంటలకి సరిపడా పనులుంటాయి. పార్కుల్లో, హోటళ్లల్లో కల్సుకోవడంపట్ల నాకెలాంటి ఆసక్తి లేదు. ఇందాకటినుంచీ నేను పెడుతున్న కండిషన్లు వింటూ ఉంటే మీకు అన్పించవచ్చు.

నేను అవతలి వ్యక్తి అభిప్రాయాలకి ఎటువంటి విలువ ఇవ్వనని. అది నిజంకాదు. మన జీవితంలో ప్రతి దశలోనూ కొన్ని ప్రత్యేకమైన బాధ్యతలుంటాయి. ఆ సమయంలో వాటికి మాత్రమే ఇంపార్టెన్స్ ఇవ్వాలి. అప్పుడు ప్రాధాన్యతలు మారితే దాని ప్రభావం తరువాత జీవితం మీద ఉంటుంది.

నా చదువులో ఆఖరు రెండు సంవత్సరాలివి. నా ఏకాగ్రత పూర్తిగా చదవుమీదే ఉండాలి.

పెళ్లి తరువాత భర్తకి ఇవ్వాల్సిన ప్రాధాన్యత ఇస్తాను. పెళ్లయిన తరువాత పూర్తి గృహిణిగా నా బాధ్యతల్ని నిర్వర్తిస్తాను. అది సమంజసంగా కూడా ఉంటుంది. అంతేతప్ప పెళ్లి కాకముందు రొమాన్స్‌లు, వాలంటైన్‌డే గిఫ్టులు, గ్రీటింగ్ కార్డులు...వీటిమీద నాకు సదభిప్రాయంలేదు. విన్నారుగా... మీ మనసులో ఇంకా నాపట్ల ఆసక్తి ఏమైనా మిగిలి వుంటే మావాళ్లని సంప్రదించండి. మరో ముఖ్య విషయం మావాళ్ళు సరేనంటే నాదో చివరి కండిషన్ ఉంటుంది.''



'ఏమిటది?''

'అగ్రిమెంట్ ఫర్ సెక్యూర్డ్ మారీడ్ లైఫ్.''

'వ్వాట్?''

"పరిస్థితి అంతవరకూ వస్తే దాని గురించి వివరించి చెబుతాను. ఇప్పటికి సెలవు'' లేచి నుంచుని చేతులు జోడించింది.


అతడు అయోమయంగా లేచి నుంచున్నాడు.

తరువాత ఒక నిర్ణయానికి వచ్చినవాడిలా "మీ ఫాదర్ అడ్రస్ ఇవ్వండి'' అన్నాడు.

ఉష కాగితం మీద రాసిచ్చింది.


అది తీసుకుని అతడు వెళ్లిపోయాడు. అప్పుడు ఊపిరి పీల్చుకుంది రాధిక.

"చంపావు... ఇవేం పెళ్లిమాటలే తల్లీ! రెండు ఉగ్రవాద సంస్థలు అగ్రిమెంట్ కుదుర్చుకున్నట్లు ఉంది.''



## జీవితంలో ఒక భాగం!

నాగార్జునతో సూపర్, సుమంత్‌తో మహానంది, రవితేజతో విక్రమార్కుడు, విష్ణుతో అస్త్రం సినిమాల్లో నటించిన అనుష్క అసలు పేరు స్వీటీషెట్టి. తెలుగు సినిమాల్లో నటించినా తెలుగు అంతగా నేర్చుకోని మిగతా హీరోయిన్లకంటే ఈమె కొంచెం నయమనుకోవాలి. ప్రస్తుతం శ్యాంప్రసాద్‌రెడ్డి కొత్త చిత్రంలో హీరోయిన్ ఓరియెంటెడ్ పాత్రలో నటిస్తున్న ఈ భామకి యోగా అంటే ఎంతో ఇష్టం. సినిమాల్లో నటించడంవల్ల కొంచెం యోగాకి దూరమైనా, యోగా తన జీవితంలో ఒక భాగమంటోంది.




"తప్పదు రాధీ... మారుతున్న సమయంతోపాటు ఆడపిల్లలూ మారాలి. నేటి పరిస్థితిని జాగ్రత్తగా గమనించు. ప్రేమ పేరుతో ఓ మగవాడి ఆకర్షణలో పడడం, చదువు పాడు చేసుకోవడం, చివరికి ఎలాగో పెళ్లివరకు వెళ్లడం, పెళ్ల వగానే పూర్తిగా స్థిరపడకముందే పిల్లలు... అప్పటికి వాడికి మోజు తీరిపోయి పిల్లలతో సహా ఈమెనూ వదిలేసి తన దారి తాను చూసుకోవడం, ఈమె నిస్స హాయంగా తండ్రి పంచన చేరడం, వృద్ధాప్యంలో ఆ తల్లిదండ్రులకు ఈ కూతురు మనశ్శాంతిని ఇవ్వకపోవడం... ఎన్ని కేసులు ఇలాంటివి చూపిం చను?

నావలన మా అమ్మానాన్నా అలా బాధపడడం నాకిష్టంలేదు. భవిష్యత్తులో నా జీవితం అస్తవ్యస్తంగా అయితే అందుకు నేనూ, నన్ను చేసుకున్నవాడు బాధ్యత వహించాలి తప్ప అలసిన నా తల్లిదండ్రులుకాదు.

వృద్ధాప్యంలో కొడుకులు చూడక, కూతుళ్లు గుదిబండలై... ఇదేం ఖర్మ కన్నవారికి? ఆఖరికి పిల్లల్ని కనడం, వారిని పెంచడం శాపంగా మారుతోంది వారికి. భవిష్యత్తులోనైనా ఈ పరిస్థితి మారాలి అంటే దీనికి పరిష్కారం ఒక్కటే... ఈ సంబంధానికి చట్టం రక్షణ కావాలి. చట్టాలు సంసారాలు చేయిం చగలవా అంటారు? మనస్సులలో మార్పులు తేలేవేమోగానీ జీవితాలు అస్త వ్యస్తం కాకుండా చూడగలవు. పిల్లలు అనాధలుగా, సంఘ విద్రోహులుగా కాకుండా చూడగలవు. ఈరకమైన జాగ్రత్తలు అటువంటి పరిస్థితులు తలెత్తిన ప్పుడు మాత్రమే అవసరపడతాయి. ఇవేవీ లేకుండా ఆనందంగా సంసారాలు చేసుకంటున్న వాళ్లు లేరనను. నేను కట్టుకోబోయేవాడిని అనుమానించడం లేదు. ముందు జాగ్రత్త మాత్రమే పడుతున్నాను. నా దృష్టిలో అది తప్పు కాదు.''

"పెళ్లికి ముందు ఆడపిల్ల ఇంత ఆలోచించాలా?''

"చాలా అవసరం. దాంతోపాటు బలమైన వ్యక్తిత్వాన్ని పెంపొందించుకో వడం కూడా అవసరం. కేవలం భార్యాభర్తల మధ్య అవగాహన లేని కారణంగా ఇటు వీరు కన్నవారు, అటు వీరిని కన్నవారు ఇద్దరూ అనేక సమస్యల్లో పడ తారు. ముఖ్యంగా అభంశుభం తెలియని ఎందరో పిల్లలు మంచి భవితవ్యాన్ని పోగొట్టుకుంటున్నారు.

వాళ్లేం తప్పు చేసారని వాళ్లకా శిక్ష? బాధ్యతలేని, సంయమనంలేని పెద్దలు వారినెందుకు ప్రపంచానికి తేవాలి? తెచ్చిన తరువాత వారిని తీరుగా పెంచే నైతిక బాధ్యత వీరిది కాదా? రోడ్డుమీద వదిలేసేవారు, చెత్తకుండీల్లో వదిలేసేవారూ, వాళ్ల ఖర్మానికి వదిలేసి ఆత్మహత్యలు చేసుకునేవారు... వీళ్లంతా చట్టానికి దొరకని నేరస్థులు. వీళ్లని ఎవరు శిక్షిస్తారు? ఇదంతా దేనివ లన జరుగుతోంది? జీవితాన్ని పంచుకునేవారి మధ్య సరైన అవగాహన లేకపో వడంవలన. అనుబంధాలకన్నా, విలువలకన్నా స్వార్థం, స్వలాభం ఎక్కువ అవడంవలన.''

"చాలాచోట్ల మనం ఊహించని సమస్యలుంటాయి.''

"ఉండొచ్చు. దానికోసం ఆడపిల్ల ఆ లక్షణాలు పెంపొందించుకునే ప్రయత్నం చేయాలి. తాను చేసుకోబోయే వాడిలో కూడా ఆ గుణాలు ఉన్నాయా లేదా అన్నది తరచి చూసుకోవాలి. పెళ్లికి ఇవే అర్హతలు. అంతే తప్ప ఐఐటి చదువులు, కాల్‌సెంటర్లలో ఉద్యోగాలు కాదు. ఒక్కరోజు కోసం అవసరమయ్యే చీరలు, నగలు, ఫంక్షన్ హాలు గురించి ఆలోచించేదానిలో వందో వంతు వందేళ్ల జీవితానికి అవసరమయ్యే విషయాల గురించి ఆలో చించం. అందుకనే నిర్మొహమాటంగా ఇన్ని షరతులు విధించాల్సి వచ్చింది. ఏ పరిస్థితులైనా మనుష్యుల ఆలోచనలతో మారుతాయని నేను మనస్ఫూ ర్తిగా నమ్ముతాను రాధీ! యువతీ యువకులు సక్రమంగా ఆలోచిస్తే దాంప త్యాలు హాయిగా ఉంటాయి. పెద్దలకీ మనశ్శాంతి ఉంటుంది.''

ఆ మాటల్లో వాస్తవాన్ని అంగీకరిస్తున్నట్లుగా తలూపింది రాధిక.

★